


keratam.in www.digital.keratam.in

కెరటం

శుక్రవారం, 13 జనవరి 2023 పేజీలు 08

## ఖమ్మం వాసులు కడుపున పెట్టుకుని

# చూసుకున్నరు..

### భద్రాద్రి కొత్తగూడెం ప్రజాచైతన్యం ఉన్న జిల్లా

- కమ్యూనిస్టు విప్లవభావాలతో అద్భుతమైన ప్రగతిశీల కార్యక్రమాలు
- అన్ని రంగాల్లో దూసుకుపోతూ దేశానికే ఆదర్శం
- ఖమ్మం జిల్లాలోని ప్రతీ ఇంచుకు నీరు వచ్చే విధంగా సీతారామ ప్రాజెక్టుకు శ్రీకారం
- 37 టిఎంసిల నిల్వ సామర్థ్యంతో సీతమ్మవారి ఆనకట్ట
- నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే వనమా వేంకటేశ్వర్ రావు చాలా కృషి
- జిల్లాలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి సీఎం ప్రత్యేక నిధి నుంచి రూ.10 లక్షల చొప్పున మంజూరు
- కేంద్ర ప్రభుత్వం చెత్త వాటర్ పాలసీల వల్ల రాష్ట్రాలకు తగవులు
- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయం ప్రారంభోత్సవం
- హెలికాప్టర్ ద్వారా మహబూబాబాద్ నుంచి భద్రాద్రి కొత్తగూడెంకు చేరుకున్న సీఎం
- వేదపండితుల మంత్రోచ్ఛారణలతో ఘన స్వాగతం పలికిన జిల్లా నేతలు, అధికారులు
- బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభించి తెలంగాణ తల్లి విగ్రహాన్ని, పార్టీ జెండాను ఆవిష్కరించిన సీఎం

**శామ్, జనవరి12(కెరటం ప్రతినిధి)**

ఖమ్మం వాసులు కడుపున పెట్టుకుని చూసుకున్నరని, భద్రాద్రి కొత్తగూడెం ప్రజాచైతన్యం ఉన్న జిల్లా అని, కమ్యూనిస్టు విప్లవభావాలతో అద్భుతమైన ప్రగతిశీల కార్యక్రమాలు చేపట్టిందని, అన్ని రంగాల్లో దూసుకుపోతూ దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని, ఖమ్మం జిల్లాలోని ప్రతీ ఇంచుకు నీరు వచ్చే విధంగా సీతారామ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టామని, 37 టిఎంసిల నిల్వ సామర్థ్యంతో సీతమ్మవారి ఆనకట్ట నిర్మించుకోబోతున్నామని, నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే వనమా వేంకటేశ్వర్ రావు చాలా కృషి చేస్తున్నారని, జర్నలిస్టులకు సింగరేణి స్థలంలో కేటాయించేందుకు త్వరలో కార్యాచరణ చేపడతామని, ముర్రేడు వాగు వరద బాధను తొలిగించేందుకు ఎంత ఖర్చయినా సిద్ధంగా ఉన్నామని, జిల్లాలోని గ్రామ పంచాయ తీల అభివృద్ధికి సీఎం ప్రత్యేక నిధి నుంచి రూ.10 లక్షల చొప్పున మంజూరు చేస్తామని, కేంద్ర ప్రభుత్వం చెత్త వాటర్ పాలసీల వల్ల రాష్ట్రాలకు తగవులు జరుగుతున్నా యని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమీకృత కార్యాలయం సముదాయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు గురువారం ప్రారంభోత్సవం చేశారు. హెలికాప్టర్ ద్వారా మహబూబాబాద్ నుంచి భద్రాద్రి కొత్తగూడెంకు చేరుకున్న సీఎం కేసీఆర్‌కు జిల్లా నేతలు, అధికారులు వేదపండితుల మంత్రోచ్ఛారణలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీఎం కేసీఆర్ గారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



సమీకృత కార్యాలయాల సముదాయం ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి నూతన కలెక్టరేట్ కార్యాలయాన్ని ప్రారంభించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య కొబ్బరికాయ కొట్టి జిల్లా కలెక్టర్ ఛాంబర్ ను సీఎం ప్రారంభించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ ను కుర్చీలో కూర్చోబెట్టి, పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ సీఎం కేసీఆర్‌కి దేవతాప్రతిమను అందించి కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బహిరంగ సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.... భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు ఈ రోజు రాష్ట్రంలోనే అత్యద్భుతమైన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ప్రారంభించుకున్నందుకు యావత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలను, అధికారులను అభినందిస్తున్నానని తెలిపారు. ప్రజలకు మేలు చేసే పవిత్రమైన దేవాలయంలాగా ఈ కార్యాలయం పనిచేయాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పడిందని, కలెక్టరేట్ అందుబాటులోకి వచ్చిందని, మెడికల్ కాలేజీ వచ్చిందని, ఇక్కడే భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వచ్చిందని. ఇంకా చాలా చాలా వచ్చాయని, భవిష్యత్ లో ఇంకా వస్తాయని తెలిపారు. సింగరేణి కొత్తగూడెం నుండే విస్తరించి ప్రస్తుతం అద్భుత ఆదాయ వనరుగా, ఉద్యోగాల వనరుగా సింగరేణి సిరుల కల్పవల్లిగా మన తెలంగాణ కొంగుబంగారంగా నిలిచిన గడ్డ మన కొత్తగూడెం ఇల్లందు గడ్డ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం ప్రజాచైతన్యం ఉన్న జిల్లా అని, కమ్యూనిస్టు విప్లవభావాలతో అనేక రకాల ఉద్యమాల్లో పాల్గొంటూ, అద్భుతమైన ప్రగతిశీల కార్యక్రమాలను ఈ ప్రాంతం చేపట్టిందన్నారు. నాడు తెలంగాణ ఉద్యమ సమయంలో పోలీసులు తనను అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెడితే ఇదే ఖమ్మం జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున పోరాటం చేసి కడుపులో పెట్టుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. అందరి ఆశీర్వాద బలం, ఐక్య పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం సాకార మైందని, ఏడున్నర ఎనిమిదేండ్ల క్రితం ఉన్న తెలంగాణకు నేటికు అసలు పోలిక, పొంతన లేదన్నారు.

ఆనాడు మన తలసరి ఆదాయం 87 వేల రూపాయలు ఉంటే.. ఈనాడు మన తలసరి ఆదాయం 2 లక్షల 78 వేల రూపాయలు ఉందన్నారు. ఆనాడు మన జీఎస్డీపి కేవలం 5 లక్షల కోట్ల రూపాయలు అయితే ఈనాడు మన జీఎస్డీపి 11.5 లక్షల కోట్ల రుపాయలు అన్నారు. భారతదేశంలోనే తలసరి విద్యుత్ వినియోగంలో నెంబర్ వన్ స్టేట్ తెలంగాణ అని, 33 జిల్లాల్లో జిల్లా పరిపాలన కేంద్రాలతో పాటు మెడికల్ కాలేజీలను కూడా మంజూరు చేసుకున్నామని, అందులో భాగంగానే కొత్తగూడెం మిగతా 2లో...





(మొదటి పేజీ తరువాయి)

జిల్లాకు కూడా మెడికల్ కాలేజీ వచ్చినందుకు తనకు సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, కులాలు, మతాలు, వర్గాలకు భిన్నంగా సమాజాన్ని దేవాలయంగా భావించి అందరి సంక్షేమాన్ని కాంక్షించి కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. కేసీఆర్ కిట్‌ను పేదింటి మహిళల క్షేమాన్ని కాంక్షించి పూర్తి మానవీయ కోణంలో అమలు చేస్తున్నామని, ప్రజల నుండి డిమాండ్లు లేకపోయినా అద్భుతమైన కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, అన్ని రంగాల్లో దూసుకుపోతూ దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. కాళేశ్వరం పూర్తి చేసుకోవడంతో పాటు, ఖమ్మం జిల్లాలోని ప్రతీ ఇంచుకు నీరు వచ్చే విధంగా సీతారామ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టుకున్నాం. ఇది పూర్తయితే ఖమ్మం జిల్లా యావత్తు సస్యశ్యామలమవుతుందన్నారు. భద్రాద్రి దేవాలయానికి సమీపంలోనే 37 టిఎంసిల నిల్వ సామర్థ్యంతో సముద్రాన్ని తలపించే విధంగా సీతమ్మవారి ఆనకట్ట కట్టుకుంటున్నామని, మిషన్ భగీరథతో ప్రతీ గ్రామానికి, తండాకు, కోయగూడానికి స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నామని తెలిపారు. మనిషి పుట్టినప్పటి నుండి మరణించేవరకు ఏదో రకంగా సహాయం అందే విధంగా కార్యక్రమాలను అమలుచేస్తున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సిఎంఆర్‌ఎఫ్ కింద ఎమ్మెల్యేల సహకారంతో పేదలకు సాయం అందుతున్నదన్నారు.

ఎమ్మెల్యే వనమా వేంకటేశ్వర్ రావు నియోజకవర్గ అభివృద్ధి కోసం చాలా కృషి చేస్తున్నారు. ఆయన విజ్ఞప్తి మేరకు కొత్తగూడెం పట్టణానికి ముర్రేడు వాగు వరద బాధను తొలిగించేందుకు ఎంత ఖర్చయినా పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, వారం పది రోజుల్లో ఈ సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం. అంతకుముందు ఇండ్ల స్థలాల మంజూరులో స్థలాలు రాని జర్నలిస్టులకు సింగరేణి స్థలంలో కేటాయించేందుకు త్వరలో కార్యాచరణ చేపడతామన్నారు. కొత్తగూడెం జిల్లాలోని 481 గ్రామ పంచాయతీల అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి నుంచి గ్రామానికి రూ.10 లక్షల చొప్పున మంజూరు చేస్తున్నాను. వెంటనే ఆ నిధులు అందుబాటులోకి వస్తాయని, కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీల అభివృద్ధికి ఒక్కో మున్సిపాలిటీకి రూ.40 కోట్ల చొప్పున, ఇల్లందు, మణుగూరు మున్సిపాలిటీల అభివృద్ధికి ఒక్కో మున్సిపాలిటీకి రూ.25 కోట్ల చొప్పున ప్రత్యేక ఫండ్‌ను మంజూరు చేస్తున్నాం. త్వరలోనే ఈ నిధులను విడుదల చేస్తామన్నారు. ఇక్కడి మైనింగ్ ఇన్స్టిట్యూట్‌ను ఇంజనీరింగ్ కాలేజీగా ప్రకటించగా, ఇది సమగ్రంగా లేదని, దీన్ని పూర్తిస్థాయి ఇంజనీరింగ్ కాలేజీగా అభివృద్ధి చేస్తామన్నారు. ఎనిమిదేండ్ల క్రితం అధికారంలోకి





వచ్చిన తర్వాత మన రాష్ట్ర జీఎస్డీపిని 5 లక్షల కోట్ల రూపాయల నుండి 11.5 లక్షల కోట్ల రూపాయలకు పెంచుకున్నామని, అదే సమయంలో కేంద్రంలో అధికారం చేపట్టిన బిజెపి పార్టీ అనుసరించిన అసంబద్ధ, దుర్మార్గ పూరిత విధానాల వల్ల మనకంటే గొప్పగా కాదు కనీసం మన స్థాయిలో పనిచేసినా మన రాష్ట్ర జీఎస్డీపి 14 లక్షల కోట్ల రూపాయలుండేదని, అంటే ఒక్క మన తెలంగాణ రాష్ట్రమే 3.5 లక్షల కోట్ల రూపాయలను కోల్పోయిందన్నారు. ఒక రాష్ట్రమే ఇంత కోల్పోతే మిగతా దేశమంత ఎంత నష్టపోయుంటుందని, అదే మాట నేను అసెంబ్లీలో కూడా చెప్పానని, ప్రజలు దీని పై ఆలోచన చేయాలన్నారు.

ప్రజలందరినీ కడుపులో పెట్టుకొని చూసుకోవాల్సిన కేంద్రం ప్రజలను విడదీసి, మతచిచ్చు పెట్టి, కులాల కుంపట్లు పెట్టి ద్వేషం రగిలిస్తే ఆ విషవృక్షాలు ఎవరిని దహించి వేస్తాయి.? జాతి జీవనాడి కలుషితం కాదా? అని ప్రశ్నించారు. దేశంలో తాలిబన్ సంస్కృతి రాజ్యమేలితే పెట్టుబడులు వస్తాయా... ఉద్యోగాలు ఉంటాయా... ఉన్న పరిశ్రమలు నిలబడి ఉంటాయా.. అని ప్రశ్నించారు. అశాంతిని రాజేస్తే కర్ఫ్యూలు, లాఠీఛార్జీలు, ఫైరింగ్ ల్లాంటి వాతావరణం ఉంటే సమాజం ఎంత భ్రష్టుపట్టపోతుంది.? ఇదంతా మీరు గమనిస్తూనే ఉన్నారన్నారు. దయచేసి మీరు మీ మీ ఇండ్లకు, బస్తీలకు, గ్రామాలకు వెళ్ళిన తర్వాత పెద్దలతోని 10 నిమిషాలు ఈ విషయం పై చర్చ పెట్టమని తాను కోరుతున్నానని, ఇలా చేస్తే ఒక దీపంతో మరో దీపం వెలిగించినట్టుగా చైతన్యం వెల్లివిరిసి దేశానికి మేలు జరుగుతుందని, తెలంగాణ మంచిగున్నది అనుకుంటే సరిపోదు. దేశం మొత్తం బాగుంటేనే మనం కూడా బాగుంటామని, దేశ పురోభివృద్ధిలోనే మన పురోభివృద్ధి కూడా ఉంటుందన్నారు. ఈ దేశంలో రాష్ట్రాల మధ్య నీటియుద్ధాలు జరుగుతుంటాయని, ఎందుకు ఈ కొట్లాట ? నీళ్ళు లేకనా ? అని ప్రశ్నించారు. ఈ రోజు ప్రపంచంలోనే అత్యధికంగా వ్యవసాయానుకూల భూమి ఉన్న ఒకే ఒక్క దేశం భారతదేశం అని, భౌగోళికంగా మనకంటే పెద్ద దేశమైన అమెరికాలో వ్యవసాయానుకూల భూమి 29 శాతం, చైనాలో 16 శాతమే ఉందన్నారు. భారత భూభాగాన్ని ఎకరాల్లో కొలిస్తే 83 కోట్ల ఎకరాలుంటుందని, దీంట్లో 41 కోట్ల ఎకరాలు అద్భుతమైన పంట పండే భూములున్నాయని, భారతదేశంలో అద్భుతమైన మూడు రకాల ఆగ్రో క్లైమేటిక్ వాతావరణ పరిస్థితులున్నాయన్నారు. అద్భుతమైన సూర్యకాంతి, అద్భుతమైన జలసంపద మాత్రమే కాక 139 కోట్ల మానవ సంపద (జనాభా) ఉందని, మనదేశంలో 1 లక్ష 40 వేల టిఎంసిల వర్షం కురిస్తే అందులో 70 వేల టిఎంసీలు ఆవిరైపోతే, మిగతా 70 వేల టిఎంసిలు నదుల్లో కలుస్తున్నాయని, మనదేశంలో ఇప్పటిదాకా వాడుతున్నది కేవలం 20 వేల టిఎంసిలు మాత్రమేనని, మిగిలిన 50 వేల టిఎంసిలు సముద్రంపాలవతున్నాయని, మరి నీటి యుద్ధాలు ఏ కారణం చేత జరుగుతున్నాయి అని ప్రశ్నించారు.

దుర్మార్గపు కేంద్ర ప్రభుత్వ విధానాలు, చెత్త వాటర్ పాలసీల వల్ల రాష్ట్రాలకు తగవులు పెట్టి నాటి కాంగ్రెస్ నుండి నేటి బిజెపి వరకు ఎవరు పరిపాలించినా ఇదే మాదిరి ప్రేక్షకపాత్ర వహిస్తున్నాయని, మన రాష్ట్రంలోనే కృష్ణా జలాల వివాదాలను పరిష్కరిచేందుకు 2004లో ట్రిబ్యునల్ వేసిన్రు. ఈ రోజు వరకు అతీ గతీ లేదన్నారు. ఈనాటికి దేశ రాజధాని ఢిల్లీలో సరైన పద్ధతిలో నీళ్ళు రావు, కరెంటు ఉండదని, ఇది తేలిగ్గా తీసిపారేయాల్సిన విషయం కాదని, ముఖ్యంగా యువకులు, విద్యాధికులు, ఆలోచనాపరులు అందరూ ఈ విషయం పై ఆలోచించాలని కోరారు. దేశంలో స్థాపిత విద్యుత్ శక్తి 4 లక్షల 10 వేల మెగావాట్లుందని, దేశం ఏ రోజు కూడా 2 లక్షల 10 వేల మెగావాట్లకు మించి వాడలేదన్నారు. పొరుగునే ఉన్న ఛత్తీస్ గఢ్, ఒడిషాలో స్విచ్చేస్తే పనిచేసే 39 వేల మెగావాట్ల పవర్ ప్లాంట్లను రకరకాల వివాదాలతో ఆపివేశారని, ఇవాళ ఒక్క తెలంగాణలో తప్ప ఏ ఒక్క రాష్ట్రంలోనూ, ప్రధానమంత్రి గారి సొంత రాష్ట్రంలో కూడా 24 గంటల కరెంటు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. మంచినీళ్ళు, కరెంటు, సాగునీరు, ఉద్యోగాలు ఏదీ ఇవ్వరు. మరేం ఇస్తారు ? ఉపన్యాసాలే ఇస్తరా ? అని ప్రశ్నించారు.

ఎన్నికల్లో పార్టీలు గెలుస్తున్నాయి. నాయకులు గెలుస్తున్నారు. ఇది సరైన పంథా కాదు. ఎన్నికల్లో ప్రజలు గెలవాలి. పార్టీలు కాదు. ప్రజలకు పార్టీలు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చే వరకు నిలబెట్టి, నిలదీసే ప్రజాస్వామ్య ప్రక్రియ రానంతవరకు ఈ దేశంలో ఇదే సొల్లు పురాణాలు, ఇదే కాలక్షేపం చూస్తాం తప్ప న్యాయం జరగదు. రాబోయే రోజుల్లో మనం ఈ దేశాన్ని రక్షించుకోవాలంటే చైతన్యమున్న తెలంగాణ రాష్ట్రం నుంచే విజ్ఞాన వీచికలు భారతదేశమంతా ప్రసారం కావాలె. అందుకే ఈ నెల18వ తేదీన చాలా మంది పెద్దలతో పాటు భారీ బహిరంగ సభను చేపట్టనున్నాం. ఈ దేశాన్ని రక్షించుకోవడానికి ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొనాలని నేను కోరుతున్నాను. మీ అందరి దీవెనతో ఏ విధంగానైతే తెలంగాణ రాష్ట్రంలో కుల,మత, వర్ణ,వర్గ రహితంగా మౌలిక వసతుల కల్పన, ప్రజాసంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామో అదే విధంగా అందరినీ కడుపులో పెట్టుకుని ముందుకు సాగుతాం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం శాసనసభ్యుల నుంచి వచ్చిన వినతులను త్వరలోనే పరిష్కరిస్తానని తెలిపారు.

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం :**

బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయానికి చేరుకున్న సీఎం కేసీఆర్‌కి పండితులు వేద మంత్రోచ్ఛారణలతో స్వాగతం పలికారు. అనంతరం పార్టీ కార్యాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని, బీఆర్ఎస్ పార్టీ జెండాను సీఎం ఆవిష్కరించారు. బిఆర్ఎస్ పార్టీ నూతన జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావును సీట్లో కూర్చో బెట్టి సీఎం ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, కవితా నాయక్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర రెడ్డి, తాతా మధుసూధన్, ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వర రావు, రేగా కాంతారావు, రాములు నాయక్, హరిప్రియ నాయక్, మెచ్చా నాగేశ్వర రావు, బాల్క సుమన్, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతి కుమారి, సీఎం సెక్రటరీ స్మితా సబర్వాల్, జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్సీలు బాలసాని లక్ష్మినారాయణ, పూల రవిందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డి.రాజేందర్, డిసిసిబి చైర్మన్ కె.నాగభూషణం, కలెక్టర్ అనుదీప్, ఆర్ అండ్ బి ఈఎన్సీ గణపతి రెడ్డి, నిర్మాణ సలహాదారు సుద్దాల సుధాకర్ తేజ, కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





### కొత్తగూడెం పాల్వంచ మున్సిపాలిటీల అభివృద్ధికి

# రూ.80కోట్ల కేటాయింపు

- హర్షం వ్యక్తం చేసిన కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి
- రెండు రోజుల వ్యవధిలోనే సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు
- సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే వనమాకు ధన్యవాదాలు తెలిపిన చైర్‌పర్సన్



**శామ్, జనవరి12(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు విజ్ఞప్తి మేరకు కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలకు ఒక్కో మున్సిపాలిటీకి రూ.40 కోట్ల చొప్పున అభివృద్ధి పనుల కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కేటాయించడం పట్ల కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమీకృత కార్యాలయం సముదాయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు గురువారం ప్రారంభోత్సవం చేశారు. హెలికాప్టర్ ద్వారా మహబూబాబాద్ నుంచి భద్రాద్రి కొత్తగూడెంకు చేరుకున్న సీఎం కేసీఆర్‌కు జిల్లా నేతలు, అధికారులు వేదపండితుల మంత్రోచ్చారణలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీఎం కేసీఆర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి నూతన కలెక్టరేట్ కార్యాలయాన్ని ప్రారంభించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కొబ్బరికాయ కొట్టి జిల్లా కలెక్టర్ ఛాంబర్‌ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన ప్రసంగంలో కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి, కొత్తగూడెం పాల్వంచ పట్టణాలను జంట నగరాలుగా అభివృద్ధి చేయడమే వనమా లక్ష్యం అని చెప్పడం జరిగిందన్నారు. కొత్తగూడెం పాల్వంచ పట్టణాలకు 80 కోట్ల రూపాయలను మంజూరు చేయించడం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కృషితోనే సాధ్యమైందన్నారు. రాబోవు కాలంలో కొత్తగూడెం పాల్వంచ పట్టణాల అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయిస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడం శుభపరిణామన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ఎంతగానో కృషి చేసినటువంటి ఎమ్మెల్యే వనమా వెంకటేష్ రావుకి, రెండు రోజుల వ్యవధిలోనే ఈ కార్యక్రమాన్ని ఇంత విజయవంతం కావడానికి అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక అభినందనలు, ధన్యవాదములు తెలిపారు.



### జిల్లా నూతన సమీకృత కార్యాలయం ప్రారంభం పట్ల

## టీజీవోస్ అసోసియేషన్ హర్షం

**కలెక్టర్ అనుదీప్‌కి శుభాకాంక్షలు తెలిపిన అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య, కార్యదర్శి పి.విజయ కుమార్**

**శామ్, జనవరి12(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయాల సముదాయాన్ని ప్రారంభోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురుశెట్టి ఐఏఎస్‌కి టిజివోస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య, కార్యదర్శి పి.విజయ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించి... మన నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవ కార్యక్రమానకు విచ్చేసిన శాంతి కుమారి ఐఏఎస్‌ని కలిసి.. పుష్ప గుచ్చం ఇచ్చి..మన జిల్లా టిజివోస్ తరుపున హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జిల్లా గెజిటెడ్ అధికారులకు, వివిధ అధికారులకు టీజీవోస్ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో గెజిటెడ్ అధికారులు డాక్టర్ ఎం.రమేష్ బాబు, డా. వై.చిన్నప్పయ్య, ఏ వెంకటేష్, జే అబ్రహం, ఎన్.కనకదుర్గ, ఉదయ కుమార్ చంద్రమోహన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్‌లోనే ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ**

**శామ్, జనవరి12(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి పోలీస్ స్టేషన్‌లో రెండు రోజులుగా ముఖ్యమంత్రి కె.సి.అర్ వస్తున్న సందర్భంగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణను అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించారు. సోనియా గాంధీ కుమార్తె ప్రియాంక గాంధీ జన్మదినం సందర్భంగా ములకలపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ కేక్ కట్ చేసి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి కూతురు ప్రియాంక గాంధీ అలుపెరగకుండా ప్రజల సుభిక్షంగా ఉండాలని దేశం కోసం పోరాడుతోంది పోరాటం వృదా కాదు రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రియాంక గాంధీ నిండు నూరేళ్ళు ఆయువు ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యలతో వర్ధిల్లాలని తెలిపారు. పోలీస్ జులుం నశించాలి,కే.సి.అర్ నిరంకుశ పాలన నశించాలి అని కాంగ్రెస్ నాయకులు నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమములో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, పాల్వంచ, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, బొమ్మిడి మల్లికార్జున్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చావ వీరయ్య చౌదరి, పాల్వంచ పట్టణ అధ్యక్షులు చారి, కొత్తగూడెం పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, చుంచుపల్లి బీసీ సెల్ మండల అధ్యక్షులు సిరంగి శ్రీనివాస్, కొత్తగూడెం నియోజకవర్గం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు లొగని మురళి, బత్తుల వెంకటేశ్వరరావు, కొండ వెంకన్న గౌడ్,చంద్రగిరి సత్యనారాయణ, సారంగా ఫణి, పుల్లురి కుమార్,భూక్యా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## భారత సంస్కృతి, సాంప్రదాయాలు

# ప్రపంచానికే ఆదర్శం



- పండుగలు ప్రజల మధ్య స్నేహాన్ని పెంపొందించాలి.
- మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
- బాబూక్యాంపు, శేషగిరినగర్లో ఉత్సాహంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**శామ్, జనవరి12(కెరటం ప్రతినిధి)**

భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, భిన్నత్వంలో ఏకత్వం చాటుతున్న పండుగల ఉత్సవాలు ప్రజల మధ్య వ్యత్యాసాలను చేరిపేస్తున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మాజీ ఎంపిపిటీసీలు, సిపిఐ నాయకులు దుర్గరాశి వెంకటేశ్వర్లు, దుర్గరాశి లక్ష్మి ఆధ్వర్యంలో బాబూక్యాంపు ఏరియాలో, సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో లక్ష్మి దేవిపల్లి మండల పరిధిలోని శేషగిరినగర్లో ఉల్లాసంగా మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. పాశ్చాత్య పోకడలకు దూరంగా ఉంటూ తెలుగు సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం నేటితరం యువతీ, యువకులకు ఉందన్నారు. నైపుణ్యతను ప్రదర్శించడానికి చక్కని వేదికగా ముగ్గుల పోటీలు నిలుస్తాయని, కుటుంబాల మధ్య స్నేహ బంధం పెంపొందుతుందన్నారు. మహిళలు సమాజ పోకడలపై అవగాహన పెంచుకొని అందుకు అనుగుణంగా నడుచుకోవాలని, మహిళా రక్షణ చట్టాల అమలు, ప్రభుత్వ హామీల సాధనకోసం ఉద్యమాలవైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. పాలక ప్రభుత్వాలు పదే పదే వల్లే వేస్తున్న మహిళా సాధికారత ఉపన్యాసాలకే పరిమితమవుతున్నారన్నారు. మహిళా చట్టాలు, హక్కుల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని, మహిళలు ఏకమై 33శాతం రిజర్వేషన్, సాధికారత, చట్టాల అమలుకోసం ఐక్యంగా ఉద్యమించాలని, మహిళలను ఓటు బ్యాంకుగానే చూస్తున్న పాలకులకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందించి పండుగ శుభాకాంక్షలు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల నర్సయ్య, దుర్గరాసి వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య రాష్ట్ర, జిల్లా నాయకులు మున్నాలక్ష్మి కుమారి, ఏపూరి లతాదేవి, కె.చంద్రకళ, వి.పద్మజ,కె.రత్నకుమారి, దుర్గరాసి లక్ష్మి, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, గుండు శ్రీను, నాయకులు, ప్రజాప్రతినిధులు బాదావత్ సుగుణ, కోటి, అమ్ములు, కృష్ణయ్య, రాంజీ, బాగం మహేశ్వర్రావు, మద్దెల విజయలక్ష్మి, షాహెన్, పి. ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## ముఖ్యమంత్రి సమావేశానికి రజాక్ ఆధ్వర్యంలో తరలి వెళ్లిన టీబీజీకేఎస్ శ్రేణులు

**శామ్, జనవరి12(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు,12వ తేదీ గురువారం రోజు వస్తున్న సందర్భంగా స్థానిక శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు ఆదేశానుసారం టిబిజికెఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్, ఆధ్వర్యంలో టీబీజీకేయస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, డిఎల్ఆర్ కార్మికులు, ఉద్యోగులు, శ్రేయోభిలాషులు, అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా కొత్త జిల్లాలను ఏర్పాటుచేసి ప్రజలందరికి అందుబాటు దూరంలో ఉండేలా, ప్రభుత్వ సేవలు అందేలా తెలంగాణ ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు చేసింది. అందులో భాగంగా భద్రాది కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టరేట్ భవన సముదాయం గౌరవ ముఖ్యమంత్రిలు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నారు. ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో కొత్తగూడెం ఏరియా టీబీజీకే శ్రేణులు నాయకులు కార్యకర్తలు డీఎల్ఆర్ కార్మికులు సింగరేణి ఉద్యోగులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమం లో 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ, రీజనల్ సెక్రెటరీ కూసన వీరభద్రం, సెంట్రల్ కమిటీ మెంబెర్స్ గూండ రాయలింగు, విప్లవ రెడ్డి, జల్లి కిరణ్, సూరిబాబు,మోహన్ రెడ్డి, ట్రెజరర్ గోపు కుమారస్వామి, ఫిట్ కార్యదర్శు లు, చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, ఎం.డి.సత్తార్ పాష, శనిగరపు కుమార్, ఎస్కే గౌస్,కే.నట్రాజ్, సుద్దాల నరసింగం, డి.శేఖర్ బాబు, నాయకులు సకినాల సమ్మయ్య, నిమ్మల రాజు, చిరంజీవి, వల్లాల రాజేశం,డి.శంకర్ బాబు, ఎం కొమురయ్య, శ్యాంబాబు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ విశేష కృషి

- కొత్తగూడెం జిల్లాలోని 481 గ్రామ పంచాయతీల అభివృద్ధికి రూ.10 లక్షల చొప్పున మంజూరు
- హర్షం వ్యక్తం చేసిన ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ
- నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే వనమాకు ప్రత్యేక కృతజ్ఞతలు





**శామ్, జనవరి12(కెరటం ప్రతినిధి)**

గ్రామాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు విశేష కృషి చేస్తున్నారని ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ అన్నారు. హెలికాప్టర్ ద్వారా మహబూబాబాద్ నుంచి భద్రాద్రి కొత్తగూడెంకు చేరుకున్న సీఎం కేసీఆర్కు జిల్లా నేతలు, అధికారులు వేదపండితుల మంత్రోచ్ఛారణలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీఎం కేసీఆర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి నూతన కలెక్టరేట్ కార్యాలయాన్ని ప్రారంభించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య కొబ్బరికాయ కొట్టి జిల్లా కలెక్టర్ ఛాంబర్ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన ప్రసంగంలో కొత్తగూడెం జిల్లాలోని 481 గ్రామ పంచాయతీల అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి నుంచి గ్రామానికి రూ.10 లక్షల చొప్పున మంజూరు చేస్తున్నానని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వెంటనే ఆ నిధులు అందుబాటులోకి వస్తాయని తెలిపడం సీఎం కేసీఆర్ నిబద్ధతకు నిదర్శమన్నారు. అంతేకాకుండా కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీల అభివృద్ధికి ఒక్కో మున్సిపాలిటీకి రూ.40 కోట్ల చొప్పున, ఇల్లందు, మణుగూరు మున్సిపాలిటీల అభివృద్ధికి ఒక్కో మున్సిపాలిటీకి రూ. 25 కోట్ల చొప్పున ప్రత్యేక ఫండ్ ను మంజూరు చేస్తున్నామని, త్వరలోనే ఈ నిధులను విడుదల చేస్తామని ప్రకటించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. రాబోవు కాలంలో కొత్తగూడెం పాల్వంచ పట్టణాల అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయిస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడం శుభపరిణామన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ఎంతగానో కృషి చేసినటువంటి ఎమ్మెల్యే వనమా వెంకటేష్ రావుకి, రెండు రోజుల వ్యవధిలోనే ఈ కార్యక్రమాన్ని ఇంత విజయవంతం కావడానికి అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ ప్రత్యేక అభినందనలు, ధన్యవాదములు తెలిపారు.

